W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

29-6-2025







## భూములు పోయినా పరిహారం లేని పాలన

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు హెచ్చరిక

04



08

## ఒకే రోజులో 14 ప్రసవాలు

### వైద్యవృత్తికి గౌరవం తెచ్చిన సర్జన్లు

ఖమ్మం జిల్లా సర్వజన ఆస్పత్రి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రసూతి విభాగంలో శనివారం ఒక అసాధారణమైన వైద్య ఘట్టం నమోదైంది. అత్యల్ప సమయంలో అత్యధిక కాన్పులు నిర్వహించడం ద్వారా వైద్య సిబ్బంది గొప్ప సాంకేతిక నైపుణ్యం, సేవాభావం చాటారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కేవలం నాలుగున్నర గంటల వ్యవధిలో మొత్తం 14 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించారు. ఇందులో ఎనిమిది సాధారణ ప్రసవాలు, ఆరు సిజేరియన్ ఆపరేషన్లు ఉండటం విశేషం.



09

## విగ్గుతో మోసం - వీసా వెనక వ్యామోహం

### ఎన్నారై భర్తపై భార్య పోరాటం

కొత్తగూడెం జిల్లా నుంచి మనసును కలచివేసే ఎన్ఆర్ఐ మోసపు వివాహం వెలుగులోకి వచ్చింది. అమెరికాలో సెటిల్ అయిన భర్త నవీన్ రెడ్డికి పెళ్లి చేసుకుని ఏడాదిన్నర కాపురం చేసిన భార్య శ్రావ్య ఇప్పుడు తీవ్ర మానసిక క్షోభకు గురవుతూ న్యాయపోరాటానికి దిగింది. పెళ్లి ముందు తన బట్టతలను దాచి విగ్గుతో మాయ చేశాడంటే పెళ్లి తర్వాత భార్యను వీసా పేరుతో దేశానికి పంపి తిరిగి ఎక్కడా తీసుకెళ్లకుండా ముఖం చాటేశాడు.



08

# ఇదేనా 21 ఏళ్ల నిరీక్షణకు న్యాయం?

వైరా
మహా

ఖమ్మం జిల్లా వైరా మండలంలోని ముసలిమడుగు గ్రామానికి గత 21 ఏళ్లుగా ఒక టింటు టార్పాలిన్ గుడిసె మించిన గృహ పథకం దక్కలేదు. ఇది ఓ వాస్తవం. ఇది అధికారికంగా నిరూపిం చదగిన, సామాజికంగా కఠినంగా నిలిచే వాస్తవం. 2004 నుంచి 2013 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించగా, ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ద్వారా ఇళ్లు మంజూరయ్యాయి. కానీ ముసలిమడుగు మాత్రం చీకట్లో మిగిలిపోయింది.

## ముసలిమడుగు గ్రామానికి మళ్ళీ న్యాయం ఎప్పుడు

- ఇందిరమ్మ ఇళ్లు! ముసలిమడుగుకు అసలు ఎందుకు దక్కలేదు?
- 200 అర్హులు, 30 ఇళ్లు మంజూరు.. గ్రామంలో మళ్లీ కుదుపులు..

ఇది ముసలిమడుగు గ్రామ ప్రజల 21 ఏళ్ల నిస్సహాయత గాథ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలోనూ, తెలంగాణ ఏర్పడిన అనంతరం జరిగిన పాలనలందరిలోనూ ఒక సామాన్య గ్రామానికి కనీస నివాస హక్కు దక్కలేదు. వందలాది మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఇళ్లు లేక నిరాశ్రయ జీవితం గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గ్రామం నామమాత్రంగా మినహాయించబడిన దుస్థితి ముసలిమడుగులో నెలకొంది. ఇప్పుడు 3900 ఇళ్లు వైరా నియోజకవర్గానికి రావడమే తప్ప, గ్రామానికి కేవలం 30 ఇళ్లు కేటాయించడమే కారణంగా మరోసారి సామాజిక సమస్య, గ్రామీయ రాజకీయ సంఘర్షణలకు వేదికవుతోంది. పాలకుల బాధ్యతా రాహిత్యం, విధానాల అసమానత వల్ల ముసలిమడుగు ప్రజలు మరోసారి నిరసనల దశకు చేరుకుంటున్న పరిస్థితి ఏర్పడింది.

2005లో వర్షాల దెబ్బకు వైరా రిజర్వాయర్ నీరు పొంగి గ్రామానికి వరద ముప్పు ఏర్పడిన తర్వాత ప్రభుత్వం "గ్రామాన్ని తరలించాలి" అనే నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయం తర్వాత నుంచి ఎలాంటి అభివృద్ధి పథకాలూ, గృహ నిర్మాణాలూ ఆ గ్రామానికి మంజూరు కాలేదు. రెండు వర్గాల మధ్య రాజకీయ గజిబిజి మధ్య గ్రామ అభివృద్ధి అంధకారంలోకి మిగిలిపోయింది. 2006లో కూడా రిజర్వాయర్ నీటి మట్టం పెరగడంతో మళ్లీ అదే వాదన వచ్చింది - గ్రామాన్ని బదిలీ చేయాలని. కానీ ఆ తరలింపు వాయిదా పడుతూ, చివరికి పూర్తిగా మరుగున పడింది.

# తెలంగాణ టెక్ విప్లవానికి నాంది

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు టెక్నాలజీ శిక్షణలో దేశానికి మార్గనిర్దేశకంగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్‌తో భాగస్వామ్యం చేసి యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాల మార్గాన్ని అందిస్తోంది. ఒకేచోట ఉద్యోగం, పరిశ్రమ, విద్య, సాంకేతికత కలిసి అభివృద్ధి కేంద్రాలుగా మారనున్నాయి ఈ 46 ఆటీసీలు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ఓ అద్భుత విప్లవానికి ఈ టెక్ కేంద్రాలు ఆధారస్తంభాలవుతున్నాయి. గ్రామీణ అభివృద్ధి, పట్టణ ఆధునీకరణ, యువత భవిష్యత్తు %–% ఈ మూడు లక్ష్యాలకు ఒకే సమాధానంగా నిలుస్తున్నాయి ఈ సెంటర్లు. తెలంగాణను ప్రపంచ నైపుణ్యవేదికగా నిలబెట్టే బృహత్తర యత్నం ఇది. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మరోసారి చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలోని 46 నియోజకవర్గాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో అధునాతన టెక్నాలజీ శిక్షణా కేంద్రాలు %–% ఆటీసీలను ఏర్పాటు చేయనున్నట్టు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ కేంద్రాల ఏర్పాటుకు మొత్తం రూ.2076.90 కోట్ల పెట్టుబడిని మంజూరు చేసింది. ఇందులో టాటా టెక్నాలజీస్ వాటా రూ.1426.46 కోట్లు కాగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.650.44 కోట్లు. ప్రతి ఆటీసీలో రూ.45.15 కోట్లతో నిర్మాణం జరుగనుంది. శిక్షణ కోసం అవసరమైన యంత్రాలు, సాఫ్ట్‌వేర్, టూల్స్, ఆధునిక వర్క్‌షాపులు, పాఠశాల తరహాలో తరగతుల గదులు, గ్రంధాలయం, ఫర్నిచర్, బోరువెల్లు, మునిసిపల్ వాటర్ కనెక్షన్లు, పవర్ సప్లై వంటి అన్ని మౌలిక సదుపాయాలను కలిపి శాస్త్రీయంగా రూపొందించబడింది. ప్రతి కేంద్రం ఏడాదికి దాదాపు 300–500 మందికి శిక్షణ ఇవ్వగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ 46 ఆటీసీలు కేవలం నగరాలలోనే కాకుండా, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, వికారాబాద్, వరంగల్, సూర్యాపేట, కరీంనగర్, జగిత్యాల, నిర్మల్, జనగాం, భద్రాద్రి కొత్తగూడెం వంటి అన్ని జిల్లాల్లో స్థాపించనున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న యువతకు ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం ద్వారా, వారు ప్రపంచ స్థాయి పరిశ్రమల్లో పనిచేసే అవకాశం ఏర్పడుతుంది.




ఈ ఆటీసీల్లో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, 3డి ప్రింటింగ్, సి యెన్ సి ఆపరేషన్, ఆటోమేషన్, వంటి ఇండస్ట్రీ 4.0 ఆధారిత కోర్సులు ఉండబోతున్నాయి. ఇది యువతకు సామాన్య ఉద్యోగాలనే కాదు, అత్యుత్తమ నైపుణ్యాధారిత ఉద్యోగాలను అందించడానికి మార్గం కావనుంది. ఈ కార్యక్రమానికి కేంద్రంగా పని చేస్తోన్న ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనరేట్ టీ టీ ఎల్ సంస్థతో కొత్తగా ఒప్పందం చేసుకోనుంది. టి టి ఎల్ సంస్థ ఇప్పటికే గతంలో 65 ప్రభుత్వ ఐటీఐలలో ఆటీసీలు ఏర్పాటు చేయడంతోపాటు, శిక్షణలో నాణ్యత పెంచింది.

ఇప్పుడు ఈ 46 కేంద్రాలు మరింత విస్తృత లక్ష్యాలను చేరుకోవడంలో దోహదపడతాయి. ఈ ఆటీసీల ద్వారా మానవ వనరులను, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తయారుచేయడం, దేశవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలను కల్పించడం, గ్రామీణ యువతను ప్రపంచ మార్కెట్‌కు దగ్గర చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రానికి ఒక మైలురాయిగా నిలవనుంది. ఇది కేవలం శిక్షణా కేంద్రాల నిర్మాణం కాదు - ఇది తెలంగాణ యువత ఆశలకూ, కలలకూ రూపం ఇచ్చే శాస్త్రీయ ప్రణాళిక. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతీ యువకుడికి "నవతరం నైపుణ్య కవచం" అందించాలన్న దృఢ సంకల్పానికి ప్రతిరూపమే ఈ ఆటీసీ ప్రాజెక్ట్.

## కేంద్రాల వివరాలు... పూర్తిగా నియోజకవర్గాల వారీగా

- రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం నియోజకవర్గంలోని పంజగూడలో, షాద్‌నగర్ నియోజకవర్గంలోని మోగిలిగిడ్డలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో, చీవెళ్ల నియోజకవర్గంలోని కమ్మేటా గ్రామంలో ఈ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.
- వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ నియోజకవర్గంలోని హకీంపేట గ్రామంలో, పార్గి నియోజకవర్గంలోని నస్కల్ గ్రామంలో ఏర్పాటు చేస్తారు.
- ఖమ్మం జిల్లాలో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెంలో, వార్యా నియోజకవర్గంలోని తుత్తకలింగన్నపేట గ్రామంలో, సత్తుపల్లి నియోజకవర్గంలోని తుంబురులో కొత్త కేంద్రాలు బొగ్గుబడ్డాయి.
- నల్గొండ జిల్లాలో మిర్యాలగూడలో, నకిరేకల్ నియోజకవర్గంలోని నొముల గ్రామంలో, మునుగోడు నియోజకవర్గంలోని అంగడిపేట ప్రాంతంలో ఆటీసీలు ఏర్పాటుకాబోతున్నాయి.
- కరీంనగర్ జిల్లాలో చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగులో, మనకొండూర్ నియోజకవర్గంలో, హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ టెక్నాలజీ కేంద్రాలు ఆవిర్భవిస్తున్నాయి.
- నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల్లో వరుసగా ఆర్మూర్, వర్ని, శిరికొండ%–%ఇందల్వాయి ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పడతాయి.
- మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకద్ర నియోజకవర్గంలోని పల్లమారిలో, జడ్చర్ల నియోజకవర్గంలోని ఎడ్గన్‌పల్లిలో, కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకోతపల్లిలో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.
- నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తూడుకూర్తిలో ఓ ఆటీసీ ఏర్పాటవుతుంది.
- సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని జుకాల్ గ్రామంలో, అందోల్ నియోజకవర్గంలోని రాయకోడ్, జహీరాబాద్ నియోజకవర్గంలోని బూర్దిపాడ్ ప్రాంతాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.
- జనగాం జిల్లాలో జంగావోన్ నియోజకవర్గంలోని పసార్మండ్ల, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూర్‌లో కేంద్రాలు స్థాపించబడతాయి.
- వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని కత్రియాల్, పాలకుర్తి నియోజకవర్గంలో ఆటీసీలు నెలకొల్పనున్నారు.
- హనుమకొండ జిల్లాలో పరకాల, జనగాం జిల్లాలో జంగావోన్ నియోజకవర్గాలు, సిద్ధిపేట జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గాల్లో టెక్నాలజీ కేంద్రాలు స్థాపించనున్నారు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వరావుపేట, యల్లందు, దోర్నకల్ నియోజకవర్గాల్లో ఆటీసీలు ఉండనున్నాయి.
- మంచిర్యాల్ జిల్లాలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నాల గ్రామంలో ఏర్పాటు జరుగుతుంది.
- అదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గంలోని పొచేరాలో ఒక కేంద్రం ఏర్పాటు అవుతుంది.
- నిర్మల్ జిల్లాలో ఖానాపూర్ నియోజకవర్గంలోని సతన్‌పల్లి, ముధోల్ నియోజకవర్గంలోనూ ఆధునిక సాంకేతిక కేంద్రాలు వచ్చేనున్నాయి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**79మందికి రూ.25లక్షల చెక్కులను పంపిణి**



**కూసుమంచి, జూన్ 28, మహా:** కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను 25 లక్షల 2500 రూపాయల చెక్కులను కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ లు బజ్జూరి వెంకటరెడ్డి, చాట్ల పరుశురాం, పెంద్ర అంజయ్య, భీష్మాచారి, ముదిరెడ్డి కేశవరెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బొంగా నాయక్, అంజయ్య, బెల్లంకొండ కిరణ్, చిలకబత్తిని రామారావు, బానోతు రవి నాయక్, మల్లికార్జున్ గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసం కల్పించాలి

**నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు**

**సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ అనుదీప్**

సత్తుపల్లి,మహా: ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్ధ్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు. ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు ఉన్నారు.

# భూములు పోయినా పరిహారం లేని పాలన

## మున్నేరు నిర్వాసితులను కలిసిన బిజెపి నేతలు

## పరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హెచ్చరిక





**ఖమ్మం, మహా:** భూములు తీసుకుంటూ పరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టడమంటే... ఇది రాజ్యాంగాన్ని తాకట్టు పెట్టడమే. ఇది ప్రభుత్వ పశుత్వాన్ని స్పష్టంగా చూపించే ఉదాహరణ" అంటూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం రోజున ఖమ్మం నగరంలోని 29,30 డివిజన్లో మున్నేరు నిర్వాసితులను కలిశారు. ఈ సందర్భంగా బాధితులు ఇచ్చిన విజ్ఞపన పత్రాలను స్వీకరించినారు.

మున్నేరు వరదల వల్ల గత ఏడాది సర్వస్వం కోల్పోయిన నేటి వరకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందలేదని బాధితులు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులకి విన్నవించుకున్నారు. అంతేకాకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల వందలాది ఎకరాల భూములు కోల్పోతున్న వాటికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించలేదని బాధితులు గోడు వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఇది మా పార్టీ సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజల మధ్య ఉండే సంకల్పానికి నిదర్శనం. బాధితుల కోసం అవసరమైతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. వరదల వల్ల బతుకులు బతుకులా లేని స్థితిలో ఉన్న ప్రజలు –తమ భూములు కోల్పోయి నష్టపరిహారాన్ని ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కళ్లు మూసుకుని నిర్మాణ పనులకు ఎగబడి, ప్రజలపై దౌర్జన్యం చేస్తోందన్నారు. "ప్రజల కష్టం కనిపించదు కానీ కరకట్ట మాత్రం కనిపిస్తుందా?" అంటూ అధికారుల తీరుపై ఆయన బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా "ప్రజల భూములను తీసుకొని, వారిని అడగకుండా కట్టలు వేసే ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహసించడమే చేస్తోంది" అన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు న్యాయం జరగాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైసమ్మ గుడి వద్ద గ్యాస్ గోడౌన్ పక్కన ఉన్న భూసేకరణ ప్రాంతాన్ని బీజేపీ నేతలు పరిశీలించారు. మూడో పట్టణ భాజపా అధ్యక్షురాలు దార్ల మల్లీశ్వరి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, బీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌వీఎస్ యాదవ్, మూడవ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ , మందడపు సుబ్బారావు, గడీల నరేష్, మృత్యుంజయరావు, రజినీ రెడ్డి , మనీ, రుద్రగాని మాధవ్, తోడుపునూరి రవీందర్ , యుగేందర్ ,శ్రీకాంత్ ,వల్లాల రమేష్, వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం,మహా:** ఇంటర్మీడియట్ ఎం.పీ. హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సు లో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీజ్ చేసిన మెడికల్ షాపు దగ్ధానికి కారుకులైన వారిని గుర్తించి శిక్షించాలి



**బోనకల్ మహా:** మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో గురువారం. జరిగిన సంఘటన.. సంవత్సరం క్రితం రూల్స్‌కు వ్యతిరేకంగా నడుపుతున్న వెంకట గాయత్రి మెడికల్ షాప్ ను అధికారులు తనిఖీ చేసి ఆ షాపు సీజ్ చేసి అట్టి షాప్ యజమాని కళ్యాణపు కిరణ్ కుమార్ కు నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం గురువారం నాడు అట్టి మెడికల్ షాపు, షార్ట్ సర్క్యూటా లేదా ఎవరైనా తగలబెట్టారు అనేది పోలిసులు సమగ్ర విచారణ జరిపించి అసలైన నిందితులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అలాంటి దురదుష్టమైన సంఘటణలను ఆసరా చేసుకొని కొంత మంది సంఘ విద్రోహ శక్తలు వారి యొక్క రాజకియ లబ్ధి కోసం. ఇటువంటి సంఘటనకు సంబంధం లేని వక్తలను దీనిలోకి లాగి, వారి యొక్క వ్యక్తిత్వాన్ని మరియు వారి యొక్క మనోభావాలను దెబ్బతీయడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి చర్యలు చాలా నీచమైనవి. ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారికి తొందరలోనే ప్రజలు బలంగా బుద్ధి చెప్పే రోజులు వస్తాయి.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**గుండాల,మహా:** ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి కోరారు. శనివారం గుండాల గ్రామపంచాయతీ కార్యాలయంలో. ధర్తీ అభాజన బాగా దారి అభియాన్ గ్రామ సభలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గ్రామ సభలో గిరిజన సంక్షేమ శాఖ డిఎం తరపున కే సమ్మయ్య, మాజీ సర్పంచ్ కోరం సీతారాములు,మాజీ ఉప సర్పంచ్ మానాల ఉపేందర్,పిసా కమిటీ సభ్యులు పీ పెంటయ్య,జి నరసింహారావు,మీసం కృష్ణ,బాలరాజు, కృష్ణ వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## అశ్వాపురం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 28 (మహా):** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
29-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కోర్టు తీర్పును అమలు చేయకుండా
# న్యాయం చేస్తుండు

## విలేకరుల ఎదుట బాధితరాలు ఆవేదన



**కారేపల్లి, మహా :** ప్రేమించి పెళ్ళి చేసుకోని వేధింపులకు గురిచేస్తున్న భర్త పై కేసు పెట్టగా మనోవర్తి ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చిందని దానిని అమలు చేయకుండా తన భర్త అన్యాయం చేస్తున్నాడని కారేపల్లి మండలం మాధారంకు చెందిన శ్కెలజా ఆరోపించింది. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ మాధారంకు చెందిన ఏనుగు శివయ్య 16 ఏండ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడని, మాకు ఒక కుమారుడు కలిగినట్లు తెలిపింది. నాపై అనుమానం పెంచుకున్న భర్త శివయ్య పుట్టిన కొడుకును సైతం కాదన్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తాను కోర్టులో భర్తపై కేసు వేసినట్లు తెలిపింది. డీఎన్ఏ పరీక్షలో సైతం ఇరువురి కొడుకుగా తేలిందని, దీంతో భార్య, కొడుకు పోషణకు మనోవర్తి చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని బాధితురాలు పేర్కొంది. అప్పటి నుండి మనోవర్తి ఇవ్వక పోవటంతో పాటు మాధారంలో శివయ్య పేరుతో ఉన్న భూమిని సైతం అమ్మకాని పెట్టాడని, మరో మహిళతో సహజీవం సాగిస్తున్నాడని శ్కెలజా ఆరోపించింది. దీనిపై కారేపల్లి పోలీస్ స్టేషన్ కేసు పెట్టగా పోలీసులు న్యాయం చేసే క్రమంలో మాధారంకు చెందిన కొందరు పెద్దమనుషులు నా భర్తకు వత్తాసు పలుకుతూ పోలీస్ స్టేషన్ నుండి తీసుకెళ్లారని ఆరోపించింది. శివయ్య పేరున ఉన్న భూమి తమ కుమారుడు పోషణ నిమిత్తం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి తహసీల్ధార్, పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపింది.

# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులు దూరం



**కారేపల్లి, మహా :** వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవని కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఆదేశాలతో శనివారం కారేపల్లి కస్తూర్భాగాంధి విద్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు పూటల స్నానంతో పాటు పొడి దస్తులు వేసుకోవాలని సూచించారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. దోమలు వ్యాప్తి లేకుండా పరిసరాలు పరిశుభ్రత ఉండాలని దానికి విద్యార్థుల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.ర%ఖు%క్షస్నీ సౌజన్య, ఏఎన్ఎంలు చందన, సులోచన, సరస్వతి, ఉపాధ్యాయులు స్వాతి, విజయ, మమత ఆశాల ఆదెర్ల దేవకరుణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక




**చింతకాని, జూన్ 28 (మహ):** తెలంగాణ కార్మిక సంఘం చింతకాని మండలం నూతన కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికలో చింత కాని మండలం అధ్యక్షులుగా కోమట్లగూడ గ్రామానికి చెందిన వేముల జాన కిరాములు, కార్యదర్శిగా నేరేడ గ్రామా నికి చెందిన గోగుల ఆదినారాయణ ఎన్నికయ్యారు. వీరితోపాటు 19 మందిరి మండల కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి మరియు నూతన మండల కౌన్సిల్ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని కలిసిన రమ



**మధిర జూన్28 (మహా):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మధిర నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమ శనివారం మధిర కాంత్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మహిళ కాంగ్రెస్ నాయకులు.

# రాష్ట్రానికి ఆదర్శంగా వ్యవసాయాభివృద్ధి

## ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు

## ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి

- ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు
- ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి
- వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



**ఖమ్మం, మహా:** రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు. ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు. పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా సాగర్ కాలువపై పాలేరు యూటీ పనులు

**కూసుమంచి, జూన్ 28, మహా:** కూసుమంచి మండలం పాలేరు సాగర్ కాలువపై నిర్మాణం చేపట్టిన యూటీ పనులను త్వరగా పూర్తి చేయాలని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ లోలేవర్ రమేష్ అధికారుల కు సూచించారు. శనివారం పాలేరు కాలువపై యూటీ నిర్మాణ పనులను స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు త్వరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలి అని ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ, డీఈ లతో మాట్లాడా రు. వర్షాకాలం వచ్చిందని, వరదలు రాక ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

## శ్రీ సేవాలాల్ సేన స్టేట్ కమిటీ సెక్రటరీగా లాలు ప్రసాద్ ఎన్నిక

**కూసుమంచి, జూన్ 28, మహా:** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో గురువారం శ్రీ సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ జరిగాయి. ఈ మేరకు సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సెక్రటరీగా కూసుమంచి మండలం, ధర్మతండా నివాసి జర్పుల లాలు ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు బానోతు హుస్సేన్ నాయక్ నియామక పత్రాన్ని శనివారం లాలు కు అందజేశారు. వారి ఎన్నిక పట్ల ధర్మ తండా ప్రజలు, పాలేరు నియోజకవర్గ బంజారా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక చిన్న గిరిజన తండాలో పుట్టి పెరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎ, ఎంఈడి, ఎంసిజే విద్యార్హతలు పొంది బంజారా జాతి హక్కుల సాధనలో తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా గతంలో అనేక పోరాటాలు చేసి ఈరోజు రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఎన్నిక కావడం ధర్మతండా గ్రామానికి గర్వకారణంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహాసభలో లాలూ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన జాతికి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లంబాడి ఎమ్మెల్యేలకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని,మైదాన ప్రాంతంలో కూడా ఐటీడీఏల శాఖలను ఏర్పాటు చేయాలని,



లంబాడాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జీవో నెంబర్ 3ను పునరుద్ధించాలని, శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రెండు కోట్ల రూపాయల నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ నాయక్,రాష్ట్ర ఇన్చార్జి సైదా నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్నాయక్, ఇతర గిరిజన నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగాన్ని పురస్కరించుకొని కూసుమంచి మండల సేవాలాల్ సేన వ్యవస్థాపకులు తేజావత్ భాస్కర్, పాలేరు నియోజకవర్గ సేవలాల్ జయంతి ఉత్సవాల కోఆర్డినేటర్ జర్పుల భద్రు నాయక్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కోయగూడెం ఓసిని సందర్శించిన సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు

**టేకులపల్లి - మహా :** కోయగూడెం, ఓసి ని సందర్శించిన డైరెక్టర్ గౌతమ్ పోట్రు సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పతి రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వి.కృష్ణయ్య ని అడిగి



తెలుసుకున్నారు. ఓ. సి. పనిచేయున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు.

అనంతరం జెకె 5ఓ సీ ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను ఓ. సి. యొక్క కాలపరిమితి గురించి జి.యం. ని అడిగి తెలుసుకున్నారు అక్కడి నుంచి సి. హెచ్. పి. లోని లోడింగ్ పాయింట్ దగ్గరకు వచ్చి బొగ్గు రవాణా, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ అన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయాని సందర్శించారు ఈ సందర్భంగా జియం వి. కృష్ణయ్య గారు పూల మొక్క తో శాలువాతో ఘనంగా స్వాగతించారు. నూతన ప్రాజెక్టు జె. కే ఓ. సి ( పూసపల్లి )మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వై. సి ఓ ఏ క్లబ్ లో ఇల్లందు ఏరియా ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యస్వోటు జియం జాకీర్ హుస్సన్, కోయగూడెం పి.ఓ గోవింద రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతుసేన ప్రధాన కార్యదర్శి గా ధరావత్ కృష్ణ నాయక్

**టేకులపల్లి - మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల వాసి ధరావత్ కృష్ణ నాయక్ కి రాష్ట్ర రైతు సేన ప్రధాన కార్యదర్శిగా నియమించారు హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మహాసభలో సేవాలాల్ సేన రాష్ట్ర



వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ అనుబంధ కమిటీలను నియమించారు. ఇందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు మండల ప్రజలు ధరవత్ కృష్ణ నాయక్ కి నియమించడం అందరూ సంతోషం మరియు హర్షం వ్యక్తం చేశారు ధరావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ... నాకు ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో అంకితభావంతో జాతి సమస్యల పట్ల అహర్నిశలు రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు పనిచేస్తానని నాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ కి రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## ప్రయోగశాలలు నిర్వహణ పట్ల అసంతృప్తి

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 28(మహా):** పాఠశాలల్లో ప్రయోగశాలల నిర్వహణ ఆశించిన స్థాయిలో ఉండటం లేదని, దీనివల్ల విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉందని శిక్షణా కలెక్టర్, సౌరబ్ శర్మ, అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుగొండ, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్ లలో ఉన్న అటల్ టింకరింగ్ ల్యాబ్ మరియు సాధారణ ప్రయోగశాలలను సందర్శించిన ఆయన వీటి నిర్వహణ పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వీటిని సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులలో ఆశించిన సామర్థ్యాలు రాబట్టవచ్చని అన్నారు. ఈ ప్రయోగశాలలో సక్రమంగా నిర్వహించకపోవడం పట్ల ప్రదానోపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ప్రయోగశాలలు ఎంతగానో ఉపయోగపడతాయని, అటువంటి ప్రయోగశాలల నిర్వహణ సరిగ్గా ఉన్నప్పుడే విద్యావ్యవస్థ చక్కగా ఉంటుందని అందువల్ల ఈ ప్రయోగశాలలను సక్రమంగా నిర్వహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రయోగశాలలకు ఇంకా ఏమైనా పరికరాలు అవసరమైతే తనను సంప్రదించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అదేవిదంగా ఆయా పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులతో ట్రైనీ కలెక్టర్ కాసేపు ముచ్చటించారు.సబ్జెక్టు పట్ల వారి అవగాహనను పరిశీలించారు.ఈ సందర్భంగా చంద్రుగొండ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రైనీ కలెక్టర్ మొక్కను నాటారు.ఈ సందర్శన లో శిక్షణ కలెక్టర్ తో పాటుగా జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు యస్. కె. సైదులు, నాగ రాజశేఖర్ ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అధికారులతో కలెక్టర్ జితేష్ సమీక్ష

## ఉపాధి హామీ పథకంపై సూచనలు

### సరైన మార్కింగ్ ద్వారా రోజుకు 300 రూపాయలు వచ్చేటట్లు చూడాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 28 (మహా):** జిల్లాలోని అన్ని మండలాల ఎంపిటిసిలు మండల పంచాయతీ ఎఇలు మరియు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ఎపిఓలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన యావరేజ్ పేజ్ రేట్ కు సంభందించి కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని మండలాలలో ఉపాధి హామీ పథకం వేతనదారులకు అధిక వేతనం పొందేందుకు కనీసం రోజుకు 5 నుండి 6 గంటలు పనిచేసేటట్లు చూడాలని, సరైన మార్కింగ్ ద్వారా కనీస వేతనం రోజుకు 300 రూపాయలు వచ్చేటట్లు చూడాలని, గ్రామ పంచాయితీ భవనాలు, అంగన్ వాడీ కేంద్రాలకు స్థలాలు గుర్తించిన వాటిని వెంటనే పని ప్రారంభించాలని, స్థలాలు గుర్తించని వాటికి వెంటనే గుర్తించాలని, ఎంపిడిఓ లకు ఆదేశాలు జారీచేశారు. రాబోయే వారం రోజుల లోపల ఉపాధి హామీ పథకం షోషల్ ఆడిట్ పేరాలకు సంబంధించిన రిప్లైలు పంపించాలని, అలాగే వనమహెూత్సవ కార్యక్రమములో మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇరిగేషన్ చెందిన కెనాల్స్ నందు ఇరువైపులా పెద్ద స్థాయిలో (10 వరుసలలో) మొక్కలు నాటించాలని, ప్రతినర్సరీలలో ఖాళీ సంచులలో ఈత, తాటి మొక్కలు పెంచాలని అధికారులను ఆదేసించారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకము వేతనదారులకు మరియు స్వయం సహాయక సభ్యులను ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పాలసీల నందు నమోదు చేయించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కోరారు. ఉపాధి హామీ పథకం అన్ని పనులు అనగా రోడ్ల నిర్మాణాలు, భూమి అభివృద్ధి పనులు మొదలైన పనులను ఇజియస్ నియమ నిబంధనల ననుసరించి చేపట్టాలని, లేనియెడల క్రమశిక్షణా చర్యలు తీసుకొన బడతాయని హెచ్చరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ ఫేజ్-ఎఎ లో భాగంగా కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ జిల్లాలో 16 మంజూరి చేశారు. అందులో 4 మాత్రమే పని ప్రారంభించాయని, మిగిలిన 12 పనులను 3 రోజులలో ప్రారంభించ వలసినదిగా ఆదేశించారు. 429 డ్రైన్ యండ్ కమ్యూనిటి సోక్ పిట్స్ మంజూరి అయ్యాయని, వీటిని వారం రోజులలో ప్రారంభించవలసినదిగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్, 2025 సర్వే లో భాగంగా అన్ని ఇండ్లకు ఇంకుడు గుంతలు నిర్మించాలని, గ్రామాలలో పరిసరాల పారిశు ధ్యాన్ని మెరుగు పరచాలని, పంచాయితీలలోని ప్రభుత్వ కార్యాలయాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేసారు. అలాగే పారిశు ద్యం పై జరిగే సర్వే లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవుతూ వారి యొక్క వ్యక్తిగత అభిప్రాయాన్ని సిటిజన్ ఫీడ్ బ్యాక్ ద్వారా తెలియజేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో యం. విద్యాచందన, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ఇంచార్జి మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, బి. నాగలక్ష్మి, ముఖ్య కార్య నిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, శ్రీనివాసరావు, జిల్లా పంచాయితీ ఇంజనీరింగ్ అధికారి, సత్యనారాయణ, ఇఇ పి ఆర్, భద్రాచలం డివిజన్, యన్. రవి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మరియు అందరు ఎంపిడిఓ లు, మండల పి ఆర్ ఎఇ లు మరియు ఉపాధి హామీ పథకం ఎపిఓ లు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

## రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి



**సత్తుపల్లి, మహా:** రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## 10 గ్రామాలలో 1287 మంది దరఖాస్తు



**మహా భద్రాచలం:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దార్తి అబాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన క్యాంపులు ఐటీడీఏ ఏజెన్సీ ఏరియా పరిధిలో 07 మండలాలలో 10 గ్రామాలలో క్యాంపులు నిర్వహించి సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభలలో గిరిజనులు వివిధ పథకాలకు సంబంధించిన కార్డుల రిపోర్టు అధికారుల ద్వారా తెప్పించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఏజెన్సీ ఏరియా పరిధిలోని అశ్వాపురం, అశ్వరావుపేట, చర్ల, గుండాల, టేకులపల్లి, కరకగూడెం, లక్ష్మీదేవి పల్లి మండలాలలో 07 సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులకు 1287 మంది గిరిజనులు పీఎం కిషన్, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ధన్, కులం సర్టిఫికెట్లు, ఎన్ఆర్ఈజీఎస్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, 352 మంది పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాసిల్దారులు, మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు మీసేవ సెంటర్ ప్రతినిధుల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేయించడం జరిగిందని ఆయన అన్నారు.

## ధర్మ జాగరణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గణేష్



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన గణేష్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాలు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మహాసభలో సేవాలాల్ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముఖ్య సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ అనుబంధ కమిటీలు నియమించారు ఇందుకుగాను గణేష్ నాయక్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు గణేష్ నాయక్ మాట్లాడుతూ... నాకు ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో అంకితభావంతో బంజారా జాతి పట్ల అహర్నిశలు కృషి చేస్తానని రాష్ట్ర నాయకత్వంలో పలు సూచనల మేరకు పని చేస్తానని నాకు ఇంత పెద్ద బాధ్యత పెంచిన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ కి కృతజ్ఞతలు తెలిపారు

## లా సెట్ ఫలితాల్లో మెరిసిన గిరిజన విద్యార్థి



**టేకులపల్లి - మహా :** తెలంగాణలో నిర్వహించిన లాసెట్ పరీక్ష ఫలితాల్లో మండలానికి చెందిన గిరిజన బిడ్డ బోడ శ్రీకాంత్ తన ప్రతిభను చాటారు. అతను 669వ ర్యాంకు పొందారు.కుటుంబ మధ్యతరగతి కుటుంబమై నందున ఒత్తిడిలోనూ అధిగమించి విద్యపై ఆసక్తితో లా - పరీక్ష రాయడం, మంచి ర్యాంకు సాధించడంపై శ్రీకాంత్ ను పలువురు ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు అభినంది స్తున్నారు.కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఒకే రోజులో 14 ప్రసవాలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా సర్వజన ఆస్పత్రి మాతా శిశు ఆరోగ్య కేంద్రం ప్రసూతి విభాగంలో శనివారం ఒక అసాధారణమైన వైద్య ఘట్టం నమోదైంది. అత్యల్ప సమయంలో అత్యధిక కాన్పులు నిర్వహించడం ద్వారా వైద్య సిబ్బంది గొప్ప సాంకేతిక నైపుణ్యం, సేవాభావం చాటారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కేవలం నాలుగున్నర గంటల వ్యవధిలో మొత్తం 14 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించారు. ఇందులో ఎనిమిది సాధారణ ప్రసవాలు, ఆరు సిజేరియన్ ఆపరేషన్లు ఉండటం విశేషం. ఈ అరుదైన ఘనతకు కర్తలుగా నిలిచిన డాక్టర్లు, సిబ్బంది నిరంతర శ్రమ, మానవీయ విలువలతో కూడిన వైద్యం అందించడం గర్వకారణంగా మారింది. ప్రసూతి విభాగ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ యామిని పర్యవేక్షణలో వైద్య బృందం సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయవంతమైన వైద్య చరిత్ర సాధ్యమైంది. ప్రత్యేకించి ఒక అత్యవసర సీజేరియన్ కేసును సకాలంలో నిర్వహించి తల్లి, శిశువును రక్షించడం వారి వైద్య నైపుణ్యాన్ని, స్పందన సామర్థ్యాన్ని వెల్లడించింది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ వైద్య బృందాన్ని అభినందించారు. "సేవా ధర్మం నిమిత్తం సమయం, ఒత్తిడి, సంఖ్య అన్నింటినీ అధిగమిస్తూ మానవత్వంతో సేవలందించడం నిజమైన వైద్యవృత్తికి అర్హత. మా సిబ్బందిపై గర్వంగా ఉంది" అంటూ ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ ఘటన ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులపైనా ప్రజల విశ్వాసం పెరగడం సహజం. కనీస వనరులతోనూ, అత్యుత్తమ సేవలు అందించగల సామర్థ్యం ఉందని మరోసారి ఈ ఘట్టం నిరూపించింది. ఈ విజయవంతమైన ప్రసవాల శ్రేణి ఖమ్మం మాతా శిశు కేంద్రానికి మరో గుర్తింపు తీసుకొచ్చింది.

# సీతారామ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం కాంగ్రెస్‌కు పిండ ప్రదానం

**పాల్వంచ:మహా:** ఈ నెల 30న ములకలపల్లి మండలంలోని పూసుగూడెం సమీపంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్-2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండప్రదానం కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనుంది. పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి కనకేశ్ పటేల్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి శనివారం జరిగిన పార్టీ సమావేశంలో ఈ విషయాన్ని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు 18 వేల కోట్ల రూపాయలతో 90 శాతం పూర్తయిందని, కానీ మిగిలిన 10 శాతం పనులను ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలుగా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ప్రాజెక్టు నీటిని భద్రాద్రి కొత్తగూడెం రైతులకు ఇవ్వకుండా, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు తరలించడం అన్యాయం అని విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు సాగునీరు అందించే వరకు ఈ నీటిని ఇతర జిల్లాలకు పంపొద్దని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే పిండప్రదానం తరువాత బీఆర్ఎస్ నేతలు, రైతులు కలసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రాఘవేంద్ర, ఆలకుంట శోభన్, గంగాధరి పుల్లయ్య, తోట లోహిత్ సాయి, దరిమెళ్ల మురళీకృష్ణ, గిద్దలూరి శివసాయి, కూరెల్లి మురళీమోహన్ పాల్గొన్నారు.





# ఇదేనా 21 ఏళ్ల నిరీక్షణకు న్యాయం?

**వైరా, మహా:** ఇది ముసలిమడుగు గ్రామ ప్రజల 21 ఏళ్ల నిస్సహాయత గాథ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలోనూ, తెలంగాణ ఏర్పడిన అనంతరం జరిగిన పాలనలందరిలోనూ ఒక సామాన్య గ్రామానికి కనీస నివాస హక్కు దక్కలేదు. వందలాది మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఇళ్లు లేక నిరాశ్రయ జీవితం గడుపుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గ్రామం నామమాత్రంగా మినహాయించబడిన దుస్థితి ముసలిమడుగులో నెలకొంది. ఇప్పుడు 3900 ఇళ్లు వైరా నియోజకవర్గానికి రావడమే తప్ప, గ్రామానికి కేవలం 30 ఇళ్లు కేటాయించడమే కారణంగా మరోసారి సామాజిక సమస్య, గ్రామీయ రాజకీయ సంఘర్షణలకు వేదికవుతోంది. పాలకుల బాధ్యతా రాహిత్యం, విధానాల అసమానత వల్ల ముసలిమడుగు ప్రజలు మరోసారి నిరసనల దశకు చేరుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. ఖమ్మం జిల్లా వైరా మండలంలోని ముసలిమడుగు గ్రామానికి గత 21 ఏళ్లుగా ఒక టింటు టార్పాలిన్ గుడిసె మించిన గృహ పథకం దక్కలేదు. ఇది ఓ వాస్తవం. ఇది అధికారికంగా నిరూపించదగిన, సామాజికంగా కఠినంగా నిలిచే వాస్తవం. 2004 నుంచి 2013 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించగా, ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ద్వారా ఇళ్లు మంజూరయ్యాయి. కానీ ముసలిమడుగు మాత్రం చీకట్లో మిగిలిపోయింది. 2005లో వర్షాల దెబ్బకు వైరా రిజర్వాయర్ నీరు పొంగి గ్రామానికి వరద ముప్పు ఏర్పడిన తర్వాత ప్రభుత్వం "గ్రామాన్ని తరలించాలి" అనే నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయం తర్వాత నుంచి ఎలాంటి అభివృద్ధి పథకాలూ, గృహ నిర్మాణాలూ ఆ గ్రామానికి మంజూరు కాలేదు. రెండు వర్గాల మధ్య రాజకీయ గజిబిజి మధ్య గ్రామ అభివృద్ధి అంధకారంలోకి మిగిలిపోయింది. 2006లో కూడా రిజర్వాయర్ నీటి మట్టం పెరగడంతో మళ్లీ అదే వాదన వచ్చింది %-% గ్రామాన్ని బదిలీ చేయాలని. కానీ ఆ తరలింపు వాయిదా పడుతూ, చివరికి పూర్తిగా మరుగున పడింది. కానీ... గ్రామ ప్రజలకు దాని మూల్యమే పెడుతుంది. ఆ నిర్ణయం వల్ల 2005 నుంచి 2013 వరకూ ఒక్క 'ఇందిరమ్మ ఇల్లు' కూడా ముసలిమడుగులో అడుగుపెట్టలేదు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాన్ని దాటి వెళ్లిపోయింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి, డబుల్ బెడ్‌రూమ్ పథకం తెచ్చింది. ముసలిమడుగు వారికి 100 ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ కేవలం 20 ఇళ్లు మాత్రమే నిర్మించి పంపిణీ చేశారు. మిగతా 80 హామీగా మిగిలిపోయాయి. మళ్లీ అదే కథ. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మళ్ళీ ప్రారంభించడంతో వైరా నియోజకవర్గానికి మొత్తం 3900 ఇళ్లు కేటాయించారు. ఇందులో ముసలిమడుగుకు కేవలం 30 ఇళ్లు మాత్రమే మంజూరు చేస్తామంటూ అధికారులు వెల్లడించారు. అయితే ఇది మరోసారి గ్రామాన్ని చీల్చే అంశంగా మారింది. ఎందుకంటే ప్రస్తుతం గ్రామంలో 200 మంది నిరుపేదలు ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు అర్హులుగా ఉన్నారు. ఇందులో కేవలం 30 మందిని ఎంపిక చేయడం గ్రామంలోని సామరస్యాన్ని చెరిపేస్తోంది. అర్హుల ఎంపిక కత్తి మీద సాము లాంటి పరిస్థితిని తెచ్చింది. గ్రామంలో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొని ఉన్నా, 170 మందికి ఇళ్లు దక్కకపోతే మళ్లీ రాజకీయ, సామాజిక ఉద్రిక్తతలు రావొచ్చన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. గతంలో ఈ గ్రామం రెండు వర్గాల మధ్య ఘర్షణలకు అడ్డాగా మారిన నేపథ్యంలో, ఇప్పుడు ఇదే సమస్య మళ్లీ అక్కడి సామరస్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. ఇందుకే గ్రామస్తులు ఇప్పుడే స్పందించారు. "మాకు ఇప్పటికే రెండు దశాబ్దాలుగా ఇళ్లు మంజూరు కాలేదు. ఇప్పటికైనా మానవతా దృష్టితో ప్రత్యేక కోటాలో ముసలిమడుగు గ్రామానికి అదనంగా ఇళ్లు మంజూరు చేయాలి" అంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో వచ్చిన 3900 ఇళ్లను కేవలం అంకెల చుట్టూ తిరుగుతూ పంచితే, వాస్తవికంగా న్యాయం జరగదని వాదిస్తున్నారు. గ్రామస్తుల అభ్యర్థనను అర్థవంతంగా చూస్తే ఇది కేవలం ఒక వందకు పైగా కుటుంబాల ఆశ కాదు. ఇది శాశ్వత నివాసం కోసం జరిగిన ఓ సమూహ పోరాట గాథ. ప్రతి ప్రభుత్వ హయాంలో ఏదో ఒక కారణంతో వదిలిపెట్టబడ్డ ముసలిమడుగు ఇప్పుడు మళ్లీ "మరింత నిరసన, మరింత నిరీక్షణ" అనే ద్వంద్వంలో పడకూడదన్నది ప్రజల ఆకాంక్ష



# విగ్గుతో మోసం..
# వీసా వెనక వ్యామోహం

**కొత్తగూడెం, మహా:** కొత్తగూడెం జిల్లా నుంచి మనసును కలచివేసే ఎన్ఆర్ఐ మోసపు వివాహం వెలుగులోకి వచ్చింది. అమెరికాలో సెటిల్ అయిన భర్త నవీన్ రెడ్డికి పెళ్లి చేసుకుని ఏడాదిన్నర కాపురం చేసిన భార్య శ్రావ్య ఇప్పుడు తీవ్ర మానసిక క్షోభకు గురవుతూ న్యాయపోరాటానికి దిగింది. పెళ్లి ముందు తన బట్టతలను దాచి విగ్గుతో మాయ చేశాడంటే%ౌ% పెళ్లి తర్వాత భార్యను వీసా పేరుతో దేశానికి పంపి తిరిగి ఎక్కడా తీసుకెళ్లకుండా ముఖం చాటేశాడు. 2023 జూన్‌లో హైదరాబాద్ చెంగిచెర్లకు చెందిన దుబ్బాక శ్రావ్యను కొత్తగూడెం జిల్లాకు చెందిన నవీన్ రెడ్డి వివాహం చేసుకున్నాడు. వివాహానికోసం ఆమె కుటుంబం 55 తులాల బంగారం, 10 లక్షల రూపాయల కట్నం సమర్పించారు. కానీ పెళ్లి ముందే తన బట్టతలను దాచేందుకు నవీన్ రెడ్డి విగ్గు వేసి, నకిలీ రూపంతో అందరికీ మాయ చేశాడు. అమెరికాలో డల్లాస్ నగరంలో కొద్దికాలం దంపతులుగా ఉన్న ఇద్దరూ, తర్వాత మాత్రం తమ జీవితంలో ఊహించని మలుపు ఎదుర్కొన్నారు. 2024లో తన వీసా స్టాంపింగ్ ఉందని నమ్మించి భార్య శ్రావ్యను ఇండియాకు పంపాడు నవీన్. అయితే ఆమె ఇండియాకు వచ్చాక, వెంటనే ఆమె వీసాను క్యాన్సిల్ చేయించాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు %-% ఎనిమిది నెలలుగా శ్రావ్యను తిరిగి అమెరికాకు తీసుకెళ్లకుండా ఆమెను నిర్లక్ష్యం చేశాడు. తను ఫ్రెండ్లీగా విడిపోతానని, 'లైఫ్ ఎంజాయ్ చేయ్' అంటూ ఫ్రీ సలహాలిస్తూ బాధ్యతల నుంచి పారిపోయాడు. ఈ వివాహ మోసంపై శ్రావ్య కుటుంబం ఇల్లెందు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే విచారణలో విచిత్రం చోటుచేసుకుంది. నిందితుడైన నవీన్ తల్లిదండ్రులు పోలీస్ సీఐ బత్తుల సత్యనారాయణతో దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. కానీ ఇక్కడ ఊహించని మలుపు %-% బాధితులను సమర్థించిన సీఐనే ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. దాంతో బాధితురాలు శ్రావ్య పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "న్యాయం కోసం వెళ్లిన పోలీస్ స్టేషన్‌లోనే అవమానం ఎదురవుతుంది. నిందితులకు పోలీసులే వంతపాడుతున్నారు" అంటూ కన్నీటి సందేశం ఇచ్చింది. శ్రావ్య మాట్లాడుతూ "నా ఆరోగ్యంపై ఎలాంటి లోపం లేదని వైద్యులు స్పష్టం చేశారు. భర్త వైద్యపరీక్షలు చేయించాలని చెప్పినా అతను తప్పించుకుంటున్నాడు. అత్తింటివారు నన్నే తప్పుపడుతున్నారు. ఇదంతా నా మానసికాన్ని దిగజార్చే కుట్రే" అని ఆవేదన వ్యక్తం చేసింది. అమెరికాలో ఉండే తన భర్తను ప్రభుత్వం రప్పించాలి, అతనిపై న్యాయచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ కేసులో విచారణ న్యాయబద్ధంగా జరగాలని కోరింది. "ఎంత విద్యావంతురాలినైనా, ఎంత సంపన్న కుటుంబంలో పుట్టినవారినైనా పెళ్లి తర్వాత మోసం చేస్తే న్యాయం దక్కుతుందా? మానవత్వం మిగిలే ఉందా?" అని శ్రావ్య హృదయాన్ని కలచివేసే ప్రశ్నలు విసిరింది